తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELTEL/2016/68867
తెలంగాణ శాసనసభ
TELANGANA SHASANA SABHA
తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 209 | ఎడిటర్ పాలగోని రాజేష్ | 13 సోమవారం జనవరి 2025 | పెజీలు 8 వేల 4

## ప్రతి నిరుపేదకూ

# ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం

### -స్థలం ఉన్నవారిని తొలుత ఎంపిక చేస్తామని వివరణ

### -కొత్త రేషన్ కార్డుల జారీకి క్షేత్ర స్థాయిలో పరిశీలన



హైదరాబాద్ లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో స్థలం ఉన్నవారికే తొలి ప్రాధాన్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. రాష్ట్రంలో ప్రతీ పేదవాడికీ ఇల్లు ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను వేగంగా పూర్తిచేసి అర్హులకు అందజేస్తామని చెప్పారు. ఈమేరకు ఆదివారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అధికారులు, లోకల్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మంత్రి సమీక్ష నిర్వహించారు.ఇందులో ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై చర్చించినట్లు సమాచారం. సమీక్ష అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఈ నెల 16 నుంచి 20 వరకు కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన జరుగుతుందని చెప్పారు. ఈ నెల 21 నుంచి అర్హులైన వారి వివరాలను డేటా ఎంట్రీ చేసి, 26 నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని వివరించారు. జిల్లాల నుంచి హైదరాబాద్ కు వలస వచ్చిన వారికి కూడా కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.




# నాడు అద్వానీని ఎన్టీఆర్ మెచ్చుకున్నారు: - విద్యాసాగర్ రావు

ఎన్టీఆర్ సాంస్కృతిక జాతీయ వాదం ఉన్న నేత అని కితాబు మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు తన ఆత్మకథ 'ఉనిక' పుస్తకావిష్కరణలో సభలో ఆసక్తికర ప్రసంగం చేశారు. తాను గవర్నర్ గా వ్యవహరించిన కాలంలో 'ఉనిక' పుస్తకం రాశానని వెల్లడించారు. ఆర్ఎస్ఎస్ నుంచి గవర్నర్ వరకు తన ప్రస్థానం ఈ పుస్తకంలో పొందుపరిచానని వివరించారు. పాలక పక్షం, విపక్షం రాజకీయాలకు పోకుండా ఎప్పుడూ ప్రజల పక్షమే ఉండాలని స్పష్టం చేశారు. నేతల్లో సాంస్కృతిక జాతీయ వాదం ఉండాలని అభిలషించారు. నాడు బీజేపీ అగ్రనేత అద్వానీ రథయాత్ర వేళ ఎన్టీఆర్ అభినందనఎలు తెలిపారని, అశ్వమేథ యాగం చేస్తున్నారంటూ అద్వానీని మెచ్చుకున్నారని వివరించారు. ఎన్టీఆర్ తన సినిమాల ద్వారా కూడా బీసీ వాదాన్ని సమర్థంగా వినిపించారని కొనియాడారు. ఎన్టీఆర్ ట్యాంక్ బండ్ వద్ద బుద్ధ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారని విద్యాసాగర్ రావు పేర్కొన్నారు.అధికార, విపక్షాలు జాతీయ ప్రయోజనాల కోసం అయినా కొన్ని సందర్భాల్లో కలిసిపోవాలని సూచించారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఓ ప్రైవేటు బిల్లు పెడితే, విస్తృత ప్రయోజనాల దృష్ట్యా ఆయన మద్దతిచ్చారని, ఆ బిల్లు పాస్ అయిందని విద్యాసాగర్ రావు గుర్తుచేసుకున్నారు

# మాజీ ఎంపీ మందా జగన్నాథం కన్నుమూత...

## తెలుగు రాష్ట్రాల సీఎంల సంతాపం

### -అనారోగ్యంతో కన్నుమూసిన మందా జగన్నాథం

### -నిమ్స్ లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచిన మాజీ ఎంపీ

### -నాగర్ కర్నూలు నుంచి నాలుగు పర్యాయాలు ఎంపీగా గెలిచిన మందా జగన్నాథం



నాగర్ కర్నూలు మాజీ ఎంపీ మందా జగన్నాథం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మందా జగన్నాథం హైదరాబాద్ నిమ్స్ లో చికిత్స పొందుతూ నేడు తుదిశ్వాస విడిచారు. మందా జగన్నాథం నాగర్ కర్నూలు లోక్ సభ స్థానం నుంచి నాలుగు సార్లు ఎంపీగా గెలిచారు. మందా జగన్నాథం ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగానూ సేవలందించారు. మందా జగన్నాథం 1951 మే 22న జన్మించారు. ఆయన 1996, 1999, 2004, 2009లో ఎంపీగా గెలిచారు. మూడు సార్లు టీడీపీ తరఫున లోక్ సభలో అడుగుపెట్టిన ఆయన 2009లో కాంగ్రెస్ తరఫున నెగ్గారు. ఇటీవల లోక్ సభ ఎన్నికల ముందు బీఎస్పీలో చేరారు. మందా జగన్నాథం మృతి పట్ల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. నాగర్ కర్నూలు ఎంపీగా, సామాజిక తెలంగాణ ఉద్యమకారుడిగా మందా జగన్నాథం కీలకపాత్ర పోషించారని కొనియాడారు. ఆయన మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మృతి పట్ల సంతాపం తెలియజేస్తున్నానని, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతున్నానని పేర్కొన్నారు. అటు, మందా జగన్నాథం మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం తెలియజేశారు. మందా జగన్నాథం రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. పేద కుటుంబం నుంచి వచ్చి పెద్ద చదువులు చదివారని, తెలుగుదేశం పార్టీ తరఫున మూడు సార్లు ఎంపీగా గెలిచారని చంద్రబాబు వెల్లడించారు. ఈ విషాద సమయంలో మందా జగన్నాథం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని వివరించారు

# అంత అహంకారం మంచిది కాదు

### - సీఎం స్టాలిన్ పై గవర్నర్ ఫైర్



తమిళనాడులో డీఎంకే ప్రభుత్వానికి, రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవికి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తమిళనాడు అభివృద్ధిని చూస్తుంటే గవర్నర్ కు మింగుడుపడడంలేదని, ఇటీవల అసెంబ్లీకి వచ్చి కూడా ప్రసంగించకుండా వెళ్లిపోయారని సీఎం స్టాలిన్ ఆరోపించారు. గవర్నర్ చర్యలు చిన్న పిల్ల చేష్టల్లా ఉన్నాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో, గవర్నర్ ఆర్ఎన్ రవి కూడా మాటల్లో పదును పెంచారు. తమిళనాడు రాజ్ భవన్ సోషల్ మీడియా ఖాతా నుంచి ఘాటైన ట్వీట్ వెలువడింది. జాతీయ గీతాన్ని గౌరవించాలని, రాజ్యాంగం పేర్కొంటున్న ప్రాథమిక విధులను పాటించాలని చెబితే దాన్ని అసంబద్ధమని, చిన్న పిల్లల చేష్టలు అని సీఎం స్టాలిన్ మాట్లాడుతున్నారని ఆ ట్వీట్ లో మండిపడ్డారు. దేశమే సర్వోన్నతమైనది, రాజ్యాంగమే అత్యున్నత విశ్వాసం అనే విషయాలను గ్రహించకుండా... భారత్ ను ఓ దేశంగా గుర్తించని రీతిలో, దేశ రాజ్యాంగాన్ని కూడా అగౌరవపరుస్తున్నారంటూ స్టాలిన్ పై విమర్శనాస్త్రాలు సంధించారు. అంత అహంకారం మంచిది కాదు అని గవర్నర్ ఆర్ఎన్ రవి హితవు పలికారు. ఇటీవల నూతన సంవత్సరాది సందర్భంగా తమిళనాడు అసెంబ్లీ తొలి సమావేశం వేళ... జాతీయగీతం ఆలపించలేదన్న కారణంతో గవర్నర్ ఆర్ఎన్ రవి ప్రసంగించకుండానే వెళ్లిపోయారు. దాంతో, రాజ్ భవన్ కు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య విభేదాలు మరింత ముదిరాయి



# విపక్ష నేతల అనుభవాన్ని ఉపయోగించుకుంటాం

### -మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమం

### -హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

### -తాను ఎవరి సలహాలైనా స్వీకరిస్తానన్న సీఎం

### -తనకు ఎలాంటి భేషజాలు లేవని స్పష్టీకరణ

మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు ఆత్మకథ 'ఉనిక' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ... విపక్ష నేతలు అయినా సరే, వారి అనుభవం అవసరం అనుకుంటే తప్పకుండా స్వీకరిస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పలు రాష్ట్రాల్లో అధికార, విపక్షాలు అని తేడా లేకుండా అన్ని పార్టీలు కలిసికట్టుగా పోరాడుతున్నాయని అన్నారు. తనకు ఎటువంటి భేషజాలు ఉండవని, ఎవరి నుంచైనా సలహాలు తీసుకుంటానని స్పష్టం చేశారు. విద్యాసాగర్ రావు వంటి వ్యక్తుల అనుభవం రాష్ట్రానికి ఎంతో అవసరం అని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందేలా పాటుపడుతున్నామని అన్నారు. మనం పోటీ పడాల్సింది అమరావతితో కాదని... ప్రపంచ నగరాలతో అని తమ వైఖరిని చాటిచెప్పారు. కేంద్రం చేయూత అందిస్తేనే రాష్ట్రాల అభివృద్ధి పరిపూర్ణమవుతుందని... మెట్రో, ఆర్ఆర్ఆర్ అంశాల్లో సహకారం అందించాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశానని రేవంత్ వెల్లడించారు.

## దగ్గుబాటి కుటుంబంపై

# కేసు నమోదు...

### -ఏ2గా విక్టరీ వెంకటేశ్

పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన ఫిలిం నగర్ పోలీసులు డెక్కన్ కిచెన్ హోటల్ వివాదంలో సినీ హీరో దగ్గుబాటి వెంకటేశ్ కుటుంబంపై కేసు నమోదైంది. ఈ కేసు ఎఫ్ఐఆర్ లో విక్టరీ వెంకటేశ్ ను ఏ2గా పేర్కొన్నారు. నందకుమార్ అనే వ్యక్తికి, దగ్గుబాటి కుటుంబానికి డెక్కన్ కిచెన్ హోటల్ స్థలం విషయంలో వివాదం నడుస్తోంది. 2022లో జీహెచ్ఎంసీ సిబ్బంది, బౌన్సర్లతో కలిసి దగ్గుబాటి కుటుంబం ఈ హోటల్ ను కొంతమేర ధ్వంసం చేసింది. నందకుమార్ దీనిపై హైకోర్టును ఆశ్రయించడంతో... ఆ స్థలంలో ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని, యథాతథ స్థితిని కొనసాగించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ... గతేడాది జనవరిలో దగ్గుబాటి ఫ్యామిలీ ఆ హోటల్ ను పూర్తిగా నేలమట్టం చేసింది. దాంతో నందకుమార్ నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. నిన్న నందకుమార్ పిటిషన్ ను విచారించిన కోర్టు... దగ్గుబాటి కుటుంబంపై కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో విచారణ జరపాలని ఫిలింనగర్ పోలీసులను ఆదేశించింది. అంతేకాకుండా, హైకోర్టు ఆదేశాల ఉల్లంఘనపైనా చర్యలు తీసుకోవాలని పోలీసులకు స్పష్టం చేసింది. నాంపల్లి కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో... ఫిలింనగర్ పోలీసులు దగ్గుబాటి ఫ్యామిలీపై 448, 452, 458, 120 (బి) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ లో ఏ1గా దగ్గుబాటి సురేశ్, ఏ2గా వెంకటేశ్, ఏ3గా దగ్గుబాటి రానా, ఏ4గా దగ్గుబాటి అభిరామ్ లను పేర్కొన్నారు.

## మినీ గోకులాలతో రైతులకు

# ఆర్థిక భరోసా: మంత్రి నాదెండ్ల

తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర మండలం అత్తోట గ్రామంలో నూతనంగా నిర్మించిన మినీ గోకులం షెడ్లను మంత్రి నాదెండ్ల మనోహర్ ఈరోజు ఉదయం ప్రారంభించారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈ మినీ గోకులం షెడ్లను నిర్మించారు. అలాగే పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమాలను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల పశువులకు గ్రాసం వేసి కొంతసేపు వాటితో గడిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా నేడు మినీ గోకులం షెడ్లను ప్రారంభించామని తెలిపారు. మినీ గోకులాలతో రైతులకు ఆర్థిక బాసట, ఉపాధి లభిస్తుందని అన్నారు. ఈ పథకంలో రైతులు 10% ఏర్పాటు చేసుకుంటే, ప్రభుత్వం 90% సబ్సిడీ అందిస్తోందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని నాదెండ్ల తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో గుంతలు పూడ్చే పనులు కూడా నిర్వహించలేని పరిస్థితి ఉండేదని విమర్శించారు. డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ ప్రమాణస్వీకారం చేసిన తర్వాత పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గత ఏడాది పల్లెల్లో రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెనాలి నియోజకవర్గం లో గ్రామీణ రహదారుల నిర్మాణం కోసం మరో 25 కోట్ల రూపాయలు కేటాయించిన విషయాన్ని మంత్రి తెలిపారు. ఇక, మంత్రి నాదెండ్ల అత్తోట గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు భోగి పండ్లు పోసి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు.

శాసనసభ


# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు

**చండూర్ జనవరి 12 (శాసనసభ న్యూస్):**
చండూరు మున్సిపల్ కేంద్రంలో ఆధ్యాత్మిక వేత్త స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు భారతీయ జనతా పార్టీ మండల, మున్సిపల్ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక చౌరస్తాలో వివేకానందుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం నాయకులు మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను హైందవ సంఘటిత శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు. ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్రసంకల్పం కలిగిన వంద మంది యువకులు నాతో ఉంటే దేశ స్వరూపాన్నే మారుస్తానన్న స్వామీజీ మాటలు దేశ యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. "బలమే జీవనం బలహీనతే మరణం" అని వివేకానందుడు చెప్పిన ధీరవాక్కులు పోరాటస్ఫూర్తిని రగిలిస్తాయన్నారు. లేవండి మేల్కొనండి గమ్యం చేరే వరకు విశ్రమించకండి అని గర్జించిన స్వామి వివేకానందుని జీవితం ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని భారతమాత సేవలో తరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అన్నేపర్తి యాదగిరి, యువ మోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, యువమోర్చా జిల్లా నాయకులు సోమ శంకర్, జిల్లా నాయకులు తడకమల్ల శ్రీధర్, ఇరిగి




ఆంజనేయులు, సామ వెంకట్ రెడ్డి, బిజిలి యాదయ్య, మండల ఉపాధ్యక్షులు జెట్టి యాదయ్య, నలపరాజు యాదగిరి, సీనియర్ నాయకులు చెనగాని శేఖర్, పళ్లెగొని చంద్రమౌళి, కారింగు విజయ్, యువ మోర్చా మాజీ మండల అధ్యక్షులు ఆస్కాని శ్రీను, యువ మోర్చా నాయకులు వేముల పవన్, బూత్ అధ్యక్షులు తోకల రవీందర్, చిట్టిప్రోలు వెంకటేశం, చెరిపల్లి కృష్ణ, పున్న అరుణోదయ, పల్లపు స్వామి, మండల నాయకులు పులిజాల రవీందర్, బోయపల్లి వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేయడం దుర్మార్గం

**-పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం సరికాదు**

**-కాంగ్రెస్ పరిపాలనలో దాడులేన... అభివృద్ధి ఏమైనా ఉన్నదా**

**-బొల్లంపల్లి వెంకటేష్ ఖండన**

యాచారం శాసనసభ న్యూస్ (జనవరి 12):. యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు దాడి చేయడాని బిఆర్ఎస్ పార్టీ మండల బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి వెంకటేష్ ఖండించారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ చలో భువనగిరి పిలుపు మేరకు శాంతియుతంగా నిరసన కార్యక్రమానికి పిలుపులో భాగంగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను నాయకులను యాచారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఆదివారం అనంతరం వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పరిపాలనలో ప్రతిపక్ష పార్టీ నేతల పైన, పార్టీ కార్యాలయం పైన దాడులు చేయడమేనా. అభివృద్ధిలో శూన్యమని నేతలు ఎద్దేవా చేశారు. శాసనసభ ఎన్నికల్లో 6 గ్యారంటీలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలను అమలు చేయకుండా ప్రతిపక్ష నేతలపై దాడులు చేయడం మంచిది కాదని వారు మండిపడ్డారు. రైతులకు రైతుబంధు, రైతు రుణమాఫీ అమలు చేయకుండా



ప్రతిపక్ష నేతలను ఇబ్బంది పెట్టడం చాలా దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ పార్టీ దాడులకు పాల్పడితే భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదని కాంగ్రెస్ పార్టీ నేతలకు సవాలు విసిరారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు దాడులు మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిన్నోళ్ళ జంగమ్మ యాదయ్య, కాజ్ మహమ్మద్, అబ్బాస్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉన్న ఊరు.. కన్నతల్లితో సమానం

# ఎంత ఎత్తుకు ఎదిగిన.. ఊర్‌లో తీపి జ్ఞాపకాలు

**-గెజిటెడ్ ఉపాధ్యాయుడు శ్రీధర్ గౌడ్ కు ఘనంగా సన్మానం**

**-చింతపట్ల గ్రామ అభివృద్ధికి సహకరిస్తా**

**-ఉపాధ్యాయుడు శ్రీధర్ గౌడ్**

**ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న.. నిత్యం ప్రజాసేవ**

**-పి ఈ టి సాబేర్**

**యాచారం శాసనసభ న్యూస్ ( జనవరి 12):.** ఉన్న ఊరు కన్నతల్లి లాంటిదని రాష్ట్ర గెజిటెడ్ ఉపాధ్యాయుడు సిద్ధగోని శ్రీధర్ గౌడ్ అన్నారు. ఆదివారం అనంతరం.. మండల పరిధిలోని చింతపట్ల గ్రామానికి చెందిన గెజిటెడ్ ఉపాధ్యాయుడు శ్రీధర్ గౌడ్ ని ప్రధానోపాధ్యాయుల సంఘానికి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా... తన సొంత గ్రామానికి తోటి ఉద్యోగస్తులందరూ ఆహ్వానించారు. ఆయనకు గ్రామ పెద్దలు లిక్కి శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ సత్యం, కుంటిరి గిరి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత లిక్కి అనుద్రా రెడ్డి, మాజీ సర్పంచ్ పెండ్యాల పద్మ చంద్రయ్య, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు పిరాటి అంజయ్య, నకుమల్ల కృష్ణ, దీషిడి నరేష్, లిక్కి సుధాకర్ రెడ్డి, అచ్చన్న నరసింహ, మహమ్మద్ జాంగిర్, కుస్కి మల్లేష్, మచ్చ జంగయ్య ఘనంగా శాల్వాతో సన్మానించారు. గెజిటెడ్ ను సన్మానించడం ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరికి తన పుట్టిన ఊరు మీద అభిమానం ఉంటుందని మాటల్లో ఆనంద వ్యక్తం చేశారు. ఇలాంటి సౌకర్యాలు లేని ఊరైన పుట్టి పెరిగిన ఊరు పైనే మమకారం ఎక్కువ ఉంటుందని తెలియజేశారు. ఎక్కడ ఉన్న, ఎంత సంపాదించిన సొంత ఊరు మీద ప్రేమ అభిమానం, తమ జ్ఞాపకాలను గుర్తు చేస్తూ.. గ్రామ పెద్దలని ఎల్లప్పుడూ గౌరవిస్తూనే ఉంటానని అన్నారు. చింతపట్ల గ్రామ అభివృద్ధి కోసం పెద్దల సహకారంతో నా వంతు కృషి చేస్తానని చెప్పారు. ఇలాంటి ప్రేమ అనురాగాలు ఎక్కడికిపోయినా దొరకవని అన్నారు. మన ఊరు నివాసికి గెజిటెడ్ ఆఫీసర్ కావడం, ఉపాధ్యాయుల సంఘానికి ప్రధాన కార్యదర్శిగా పదవి పొందడం గ్రామ



పెద్దలు హర్ష వ్యక్తం చేశారు.

**ఉద్యోగ రిత్యాలో .. సగం ప్రజాసేవకే**

**-ఉపాధ్యాయుడు మహమ్మద్ సాబేర్**

చింతపట్ల గ్రామానికి చెందిన మహమ్మద్ సాబేర్ మాట్లాడుతూ.. ఉద్యోగరీత్యాలో సగం ప్రజాసేవకే అంకితభావంతో పని చేస్తున్నానని చెప్పారు. గ్రామంలో కరోనాకాలంలో మా ఊరి మాబడి పేరుతో దాతల సహకారంతో అండగా ఉన్నానని తెలిపారు. జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశానని చెప్పారు. విద్యార్థులను ఆటల్లో రాష్ట్రస్థాయికి గుర్తింపు స్థాయికి ఎదిగే వరకు తన కృషి ఎంతగానో ఉన్నదని ఆయన సన్మానం సభలో మాట్లాడారు. నా వంతు సహకారం గ్రామ అభివృద్ధి కి తోడ్పడతానని అన్నారు. ఆయన సేవలను గుర్తించి గ్రామ పెద్దలు శాలువతం ఘనంగా సన్మానించారు.




# పేకాటరాయుళ్ల అరెస్ట్

**-రూ.31,180 నగదు, 7 మొబైల్ ఫోన్లు స్వాధీనం**

ఆదిబట్ల,శాసన సభ :
ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని మమ్మరాజుగూ డెంలోని మై స్పేస్ వెంచర్ ఆఫీస్ గదిలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి ఏడుగురు నిందుతులను అరెస్ట్ చేశారు . నిందితులు నవీన్, యాదగిరి, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, కరుణాకర్, శివ, మహేందర్ అదుపులోకి తీసుకున్నారు.వీరి వద్ద నుంచి . 31,180 నగదు, ఫ్లైయింగ్ కార్డులు 2 సెట్లు, మొబైల్ ఫోన్లు 7 స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్ స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి తెలిపారు.

# భోగి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

**తుర్కయంజాల్,శాసన సభ :**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు అని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆనందోత్సవాలతో సంక్రాంతి పండుగను జరుపుకోవాలని, రైతులు పాడిపంటలతో పచ్చని పంట పొలాలతో దాన్యరాశులతో తులతూగాలని కోరారు. ప్రజలు బసవయ్య, హరిదాసు దీవెనలతో సుఖంగా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని కోరుకున్నారు.



# ఆంగ్లిస్ట్ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు

**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 11**
సంక్రాంతి పర్వదిన సెలవులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో శుక్రవారం ఇబ్రహీంపట్నం ఆంగ్లిస్ట్ హై స్కూల్ లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల బాలికలతో సంక్రాంతి ముగ్గుల పోటీని నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నీలం భాను, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు





**చండూర్ జనవరి 12 (శాసనసభ న్యూస్):**
విద్యార్థులకు క్రీడలు ఆత్మస్థైర్యాన్ని నింపుతాయని, క్రీడల వల్ల విద్యార్థులలో స్నేహభావం పెరుగుతుందని ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. చండూరు మండల కేంద్రంలోని గాంధీజీ హైస్కూల్లో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడోత్సవాల్లో భాగంగా ముగ్గుల పోటీని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల,మత బేధాలు లేకుండా విద్యార్థులు స్నేహభావంతో మెలగాలని, ఇలాంటి క్రీడల పోటీలలో తరచూ పాల్గొనాలని అన్నారు. విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి డివైఎఫ్ఐ మంచి కృషి చేస్తుందని కొనియాడారు. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి మాట్లాడుతూ ముగ్గుల పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో డివైఎఫ్ఐ నిర్వహించే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, విద్యార్థులు మంచి మార్గంలో నడిచి తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరును తేవాలని కోరారు. అనంతరం పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరికీ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమము నిర్వహణకు అనుమతి ఇచ్చిన గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ డివిజన్ నాయకులు పగిళ్ల మధు, పగిళ్ల పరమేష్, మండల ఉపాధ్యక్షులు కట్ట వెంకన్న, కట్ట లింగస్వామి, మండల నాయకులు పగిళ్ల సాయి తేజ, గాంధీజీ హై స్కూల్ ప్రిన్సిపల్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# మృతిరాలి కుటుంబాని పరామర్శించిన - తోకల వెంకన్న

**చండూర్ జనవరి 12 (శాసనసభ న్యూస్):**
ఆదివారం రోజు చండూర్ మండలం పరిధిలోని నేర్మట గ్రామం మాజీ సర్పంచ్ నారపాక శంకరయ్య తల్లీ సారమ్మ మరణించారు. ఈ విషయం తెలుసుకొని పార్థివదేహానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన చండూరు మండలం మాజీ ఎంపీపీ తోకల చంద్రకళ వెంకన్న, వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పెద్దగోని వెంకన్న గౌడ్, విద్యార్థి యువజన మండల అధ్యక్షులు పనస లింగస్వామి గౌడ్, ఉడతాలపల్లి మాజీ ఎంపీటీసీ కావాలి మంగమ్మ ప్రసాద్, బుర్కాల శ్రీను, గాలెంక కృష్ణయ్య, బండమిది యలయ్య, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# ఘనంగా స్వామి వివేకానంద జయంతి..

**తుర్కయంజాల్,శాసన సభ :**
స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని బీజేవైఎం తుర్కయంజాల్ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో రాగన్నగూడ లో చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ హాజరై మాట్లాడుతూ యువత స్వామి వివేకా నందను స్ఫూరిగా తీసుకు ని ముందుకు సాగాలని సూచించారు. భారతదేశ ఖ్యాతిని, సంస్కృతీ సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పారని వక్తలు పేర్కొన్నారు. యువత చేతుల్లోనే దేశభవిష్యత ఆధారపడి ఉంటుందన్నారు, యువతీ, యువకులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆదర్శవంతంగా దేశ భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త రామ్ రెడ్డి ,కందాల బల్ దేవ్ రెడ్డి, కరాడి అనిల్ , అర్జున్ గౌడ్,రామకృష్ణారెడ్డి కొంతం బాల్ రెడ్డి విశాల్ గౌడ్ , నాగరాజు , ధార వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ యువత మానసిక ఉల్లాసానికి క్రీడోత్సవాలు



**చండూర్ జనవరి 12 (శాసనసభ న్యూస్):**
జై కేసారం గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడోత్సవాలలో భాగంగా క్రికెట్ పోటీలను ప్రారంభించిన చౌటుప్పల్ సిఐ మన్మధకుమార్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధుకృష్ణ, గడ్డం వెంకటేష్. ఈ సందర్భంగా చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి,యువత డ్రగ్స్ గంజాయి చెడు అలవాట్లకు బారిన పడకుండా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గత 34 సంవత్సరాలుగా క్రీడోత్సవాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువత క్రీడలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి రాణించాలని అన్నారు. క్రికెట్ పోటీలలో పాల్గొనే టీం సభ్యులందరినీ అభినందించి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. క్రికెట్ పోటీలను ప్రారంభించిన వారిలో ఎస్సై లక్ష్మయ్య సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య పార్టీ కార్యదర్శి పోట్ట శ్రీనివాస్, వృత్తిదారులసంఘం జిల్లా కన్వీనర్ బోదాస్ వెంకటేశం, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు బోధస్ నరేష్, దొడ్డి లింగస్వామి మాజీ వార్డ్ మెంబర్ మాడగొని మారయ్య, బండమీది యాదగిరి,డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు పాలమాకుల రాకేష్, వనం విజయ్ కుమార్ నాయకులు రుద్రగోని మధు, బోడిగే సైదులు,మాడగోని బాపూజీ, పెడకంటి రాజేష్, గంగదేవి లింగస్వామి, తూపాకుల సాయి, వినయ్, పల్లె శివకుమార్, తదితరులు పాల్గొన్నారు

# ఆదిభట్ల సీజన్ 2 వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

## -ప్రారంభించిన ఆదిభట్ల మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి నిరంజన్ రెడ్డి.

**ఆదిభట్ల, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 12**




సంక్రాంతి పండుగ సందర్భంగా కౌన్సిలర్ కోరేకలమ్మ జంగయ్య నిర్వహించిన ఆదిభట్ల సీజన్ 2 వాలీబాల్ టోర్నమెంట్ ను ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరధారుఢ్యానికి దోహద దపడతాయన్నారు, యువత ఈ అవకాశాలను సద్వినియోగపరుచుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్ మామ,పల్లె గోపాల్ గౌడ్, పాండురంగారెడ్డి, శ్రీనివాస చారి,రాజు, పిఎసిఎస్ డైరెక్టర్లు జమ్మ శ్రీశైలం,పల్లె శ్రీకాంత్ గౌడ్,నాయకులు, క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వాకిటి అంజమ్మ మృతి బాధాకరం

## -బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి

**చింతపల్లి,శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 12**
చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన వాకిటి అంజమ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం గొల్లపల్లి గ్రామంలో ఆమె మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నక్కనమోని శ్రీను యాదవ్,చాట జంగయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# బస్సులో ప్రయాణించే ప్రజలు జాగ్రత్తగా ఉండాలి




**చండూర్ జనవరి 12 (శాసనసభ న్యూస్):**
చౌటుప్పల్ నుండి గట్టుప్పల్ వరకు బస్సులో ప్రయాణిస్తున్న ఓ మహిళ ప్రయాణికులి హండ్ బ్యాగ్ లో నుండి బంగారు ఉంగరాన్ని, కాళ్ళ పట్టీలు, చెవి కమ్మలు దొంగిలించారు. సదరు మహిళ గట్టుప్పల్ లో బస్సు దిగుతుండగా హండ్ బ్యాగ్ చూసి కేకలు వేసింది. బస్సు డ్రైవర్ బస్సును ప్రక్కకు ఆపివేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఒక్కోక్కరి బ్యాగ్ లను పరిశీలించడం జరిగింది. కానీ ఏమి ఫలితం లేకుండా పోయింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత




**మిర్యాలగూడ, శాసన సభ**
:నిరుపేదల కడుపు నింపడానికి ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న రేషన్ బియ్యాన్ని కొంతమంది వ్యాపారులు పక్కదారి పట్టిస్తున్నారు. దాంతో ప్రభుత్వ ఆశయానికి గండిపడడంతో పాటు నిరుపేదల కడుపు మాడుస్తున్నారు. వివరాల్లోకి వెళితే మిర్యాలగూడలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న మినీ ట్రక్కును మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు డ్రైవర్ రవి, పోతినేని శ్రీనివాసరావు అనే ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

# హైదరాబాద్ - విజయవాడ హైవే పై ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు



**నల్గొండ జనవరి 12 శాసనసభ న్యూస్):**
సంక్రాంతి పండుగ సందర్భంగా హైద్రాబాద్ - విజయవాడ హైవేపై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్న జిల్లా పోలీసు శాఖ. వాహన దారులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పర్యవేక్షిస్తున్న మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ,ఎస్పీ శరత్ చంద్రపవార్ ఐపీఎస్. రోడ్ల మీద వాహనాలు నిలవకుండా చర్యలు చేపట్టాలని పోలీసులకు ఐజి ఆదేశించారు. వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని సూచనలు సూచించారు. బ్లాక్ స్పాట్ ల వద్ద భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు సిబ్బందిని కోరిన ఐజి సత్యనారాయణ, ఎస్పీ శరత్ చంద్ర పవార్.



# యువత క్రీడల్లో రాణించాలి

## -యాచారం ఎస్ఐ మధు

## -మల్కీజ్ గూడ లో ప్రీమియర్ లీగ్ ఫోర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

## -క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

**యాచారం శాసనసభ న్యూస్( జనవరి 12):.** గ్రామస్థాయిలో యువత క్రీడల్లో రాణించాలని యాచారం ఎస్సై మధు అన్నారు. ఆదివారం అనంతరం.. మండల పరిధిలో మల్కిజ్ గూడ లో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ప్రీమియర్ లీగ్ ఫోర్ క్రికెట్ టోర్నమెంట్ ను యాచారం ఎస్ఐ మధు ప్రారంభించారు. కొంతమంది దాతల సహకారంతో క్రికెట్ టోర్నమెంటును నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా మూడు రోజులపాటు క్రికెట్ టోర్నమెంట్ను నిర్వాహకులు క్రీడాకారులకు అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పించేటట్లు చూడాలని కోరారు. ఆటలో గెలుపు ఓటములు సహజమని తెలుసుకోవాలి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చీర యాదమ్మ, మాజీ ఎంపిటిసి దేరంగుల శారద శంకర్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, చీర శేఖర్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు గౌరారం వెంకటరెడ్డి, బెల్లి లింగయ్య, ఆర్ వెంకటేష్ యాదవ్, కొత్తపల్లి జంగారెడ్డి, జి ప్రవీణ్ రెడ్డి ,బోడ మధు, ఏ జీవన్, డి పాండు, వి అజయ్ జి లింగారెడ్డి, చీర మహేష్, విక్రం, గడల రమేష్ ,చిన్నమోని బాలకృష్ణ, వి మల్లేష్, నిర్వాహకులు వీరాజు, ఏ రాజు, ఏ జగన్, వి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గట్టుప్పల్‌లో జిల్లా స్థాయి క్రీడా పోటీలు



**చండూర్ జనవరి 12 (శాసనసభ న్యూస్):**
గట్టుప్పల్ మండల కేంద్రములో లైట్ అండ్ లైఫ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు స్వామి వివేకానంద జయంతి సందర్బంగా జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ ప్రధాన కార్యదర్శి వి రమణ, స్టార్ కమిటీ మెంబర్ వీరభద్రరావు, చండూరు మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం, తెలంగాణ కురుమ యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుండే వెంకటేష్, గట్టుప్పల్ వ్యాపారస్తులు ఇడం శ్రీనివాస్, లైట్ అండ్ లైఫ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు దోర్నాల వినయ్ కుమార్, ఉపాధ్యక్షులు భీమగాని సుభాష్, ప్రధాన కార్యదర్శి కొంగరి మల్లికార్జున, కోశాధికారి ఇడం విజయకుమార్,, సహాయ కార్యదర్శి నేలంటి రాజు, యూత్ సభ్యులు పున్న నరేందర్, పున్న మల్లేష్, పెదగని లింగస్వామి, చేరిపల్లి ప్రభాకర్, సంగెం భాస్కర్, జెల్ల కరుణాకర్, దోర్నాల కుమారస్వామి, నామన్ జీవన్, తదితరులు పాల్గొన్నారు.

# చండూర్ మండలం ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు -మాదగోని వెంకన్న

**చండూర్ జనవరి 12 (శాసనసభ న్యూస్):**



చండూర్ మండలం పరిధిలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన బీజేపీ ఓబిసి మోర్చా చండూరు మండల అద్యక్షుడు మాదగోని వెంకన్న మాట్లాడుతూ సంక్రాంతి పండుగ రంగురంగుల ముగ్గులతో రంగవల్లులను చూడముచ్చటగా కన్నుల పండుగగా తీర్చిదిదుతుందన్నారు. సంక్రాంతి పండుగ అనేది రైతులకు పెద్ద పండుగ ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు ఇంటికి వచ్చే సమయం కాబట్టి రైతులకు సంతోషాన్నిస్తుందని, హరిదాసులు, గంగిరెద్దులు, గొబ్బెమ్మలు మొదలగు వాటితో సంక్రాంతి పండుగ కళకళలాడుతుందని వివరించారు. అదే విధంగా మండల ప్రజలకు సంక్రాంతి పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు.

# విద్యాదాయిని పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**చండూర్ జనవరి 12 (శాసనసభ న్యూస్):**
కాలురాం ఘుర్కా విద్యాదాయిని విద్యాలయం పాఠశాల లో శుక్రవారం రోజు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద



స్వామి వివేకానంద జన్మదిన ప్రకటించిన గత సంవత్సరాల నుండి భారతదేశానికి యువతకు దిశా నిర్దేశాన్ని చూయించినటువంటి వ్యక్తి స్వామి వివేకానందుడు అని కొనియాడడం జరిగింది మనమందరం స్వామి వివేకానందిని అడుగుజాడల్లో నడిచి యువతకు స్ఫూర్తి దేశానికి మనమందరం మన వంతు సహాయ సహకారాలు అందించి ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శేఖర్, ప్రిన్సిపాల్ విక్రం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**-వాసవి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ మాదారం రమేష్ గౌడ్.**

ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిది జనవరి 12
స్థానిక ఇబ్రహీంపట్నం వాసవి రెసిడెన్షియల్,ఒకేషనల్ యందు ఆదివారం స్వామి వివేకానందుని 162వ జన్మదిన ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ మాదారం రమేష్ గౌడ్ పాల్గొని యువతకు స్ఫూర్తి స్వామి వివేకానందుడు అని కొనియాడారు. ప్రపంచంలో ఎక్కడ లేనటువంటి యూత్ భారతదేశంలో ఉందని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. స్వామి వివేకానందుడు అతి తక్కువ కాలం బతికినప్పుడికి వేల తరాలకు యువతకు కావలసిన శక్తియుక్తులను, శక్తి సామర్థ్యాలు ఏ విధంగా ఉండాలి యువత దేశానికి ఎంత ముఖ్యమో అనే విషయాన్ని కూడా ప్రపంచానికి చాటినటువంటి వ్యక్తి స్వామి వివేకానందుడు అని కొనియాడారు. అమెరికాలో జరుగుతున్నటువంటి ప్రపంచ సర్వమత సమ్మేళనంలో పాల్గొని భారతదేశం యొక్క కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి ఎలుగెత్తి చాటిన ఒక హైందవ సంస్కృతిని విధివిధానాలను తెలియజేసినటువంటి వ్యక్తి స్వామి వివేకానందుదాని అన్నారు. వివేకానందుడు చేసినటువంటి ప్రసంగాలకు ముదురాలై సిస్టర్ నివేదిత భారతదేశ స్వామి వివేకానంద వెంట వచ్చి సామాజిక సేవలో పాల్గొన్నారు. అతని వ్యక్తిత్వానికి నిదర్శనం వివేకానందుడు నడచిన బాటలో మనమంతా యువత నడవాలని యువతకు కావలసినటువంటి శక్తియుక్తులను ఎప్పుడూ కోల్పోరాదని సూచించడం జరిగింది. అదేవిధంగా భారతదేశానికి కావలసినటువంటి యువత ఇనుప కండరాలు ఉక్కు నరాలు కలిగిన యువత కావాలని తెలియజేయడం జరిగింది. వంద మంది యువతను నాకు ఇవ్వండి దేశాన్ని ఏ విధంగా తయారు చేయాలో నేను చేసి చూపిస్తానని స్వామి వివేకానందుడు ప్రబోధించాడు. భారత ప్రభుత్వం జనవరి 12

# గ్రామాల్లోని అన్ని రోడ్లను సిసి రోడ్లుగా మారుస్తాం

**- ప్రతి ఇంటికి కుళాయి ద్వారా నీరు అందిస్తాం**
**- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ళు నిర్మించి ఇస్తాము**
**- సబ్సిడీ పై వచ్చే బోట్లకు మత్స్యకారులు దరఖాస్తు చేసుకోండి**
**- సీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో తెలిపిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి**

కావలి, గ్రామాల్లో ఉన్న అన్ని మట్టి రోడ్లను త్వరలోనే సీసీ రోడ్లుగా మారుస్తామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం కావలి రూరల్ మండలంలోని తుమ్మలపెంట, అన్నగారిపాలెం పంచాయతీ ల్లో పలు సిమెంట్ రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. ఉదయం ప్రారంభం అయిన శంకుస్థాపనల కార్యక్రమం రాత్రి వరకు కొనసాగింది. ప్రతి గ్రామంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి విచ్చేసిన ఆయన దారి పొడవునా జననీరాజనాలు అందుకున్నారు. కొత్తసత్రం హరిజనవాడ లో 10 లక్షలు, చినరాముడు పాలెంలో 20 లక్షలు, తుమ్మలపెంట పల్లిపాలెంలో 67.40 లక్షలు,తుమ్మలపెంట బి కెనాల్ నుండి బీచ్ రిసార్ట్ వరకు 55 లక్షలు, తుమ్మలపెంట పట్టపుపాలెంలో 42.60లక్షలు, నడింపల్లి లో 12.40 లక్షలు,ఒట్టూరులో25లక్షలు, వెంకటేశ్వరపురం లో 90 లక్షలకు సంబందించిన సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ప్రతి చోట ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. సమస్యలను పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. వెంకటేశ్వరపురంలో భోగి మంటలు వేసి భోగి శుభాకాంక్షలు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తుమ్మలపెంట రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని, త్వరలోనే ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని తెలిపారు. తుమ్మలపెంట గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నానని, ఇకపై గ్రామ బాధ్యత నాదని తెలిపారు. గత వైసీపీ ఐదేళ్ల పాలన అధ్వానంగా సాగిందని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లోని ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా నీరందించే కార్యక్రమం చేపట్టబోతున్నామని తెలిపారు. ఇళ్ళు లేని ప్రతి ఒక్కరికీ ఇళ్ళు నిర్మించి ఇస్తామని తెలిపారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మత్స్యకారులకు వరమని తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీ పై ఇచ్చే బోట్లకు మత్స్యకారులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, నాయుడు రాంప్రసాద్, పాలడుగు రంగారావు, బోట్లగుంట శ్రీహరి నాయుడు,తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడివో శ్రీదేవి,ఎపివో పెంచలమ్మ, పంచాయతీ రాజ్ ఈఈ వేణుగోపాల్, డిఈ వెంకటేశ్వర్లు, ఏఈ సుబ్రహ్మణ్యం, రూరల్ సిఐ రాజేశ్వరరావు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి మహిదర్ రెడ్డి



కందుకూరు,
శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారిని మాజీ మంత్రి మహీధర్ రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఆలయంలో జరుగుతున్న అనివేటి మండప నిర్మాణ పనులను ఆయన పరిశీలించి, మండపాన్ని త్వరగా పూర్తి చేయాలని శిల్పి శ్రీనివాస్ ను కోరారు. ఆయన వెంట ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఉన్నారు.

## కావలిలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు.

కావలి,
స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కావలి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా "స్వామి వివేకానంద" విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత వివేకనంద అడుగుజాడల్లో నడవాలని ఆయన మాటలే యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.కార్యక్రమంలో వివేకానంద యూత్ సభ్యులు,టీడీపీ నేతలు, కార్యకర్తలు,వివేకానంద అభిమానులు పాల్గొన్నారు.

## పోకూరులో గోకులం షెడ్డు ప్రారంభం

వలేటివారిపాలెం,
పల్లె పండుగ కార్యక్రమంలో బాగంగా పోకూరు గ్రామంలో ఘట్టమనేని రామాదేవి కుటుంబానికి ప్రభుత్వం కేటాయించిన గోకులం షెడ్డును ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎపిడి బాబూరావు, ఎపిఓ మహేష్, టి ఏ మెట్టల అశోక్, ఈ సి వంశీ, ఎఫ్ ఏ నవులూరి సుబ్బానాయుడు మరియు టిడిపి పార్టీ అధ్యక్షుడు ముళ్ళమూడి మాల్యాద్రి, నాయకులు నలమోతు రవీంద్ర, సోమినేని తిరుమల, గొట్టిపాటి హరి, ఘట్టమనేని లక్ష్మి నరసింహం, అత్తోట వెంకటేశ్వర్లు, బొల్లినేని నరసింహం,నవులూరు రమణయ్య , నవులూరి రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు



## రామారావు పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు,
:పట్టణంలోని డివినగర్ లో తెలుగుదేశం పార్టీ నాయకుడు మురకొండ రామారావు ఆదివారం మృతి చెందారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మురకొండ రామారావు ఇంటి వద్దకు వెళ్లి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు,
కందుకూరు నియోజకవర్గ ప్రజలకు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, భోగ భాగ్యాలతో, పాడిపంటలతో, సిరి సంపదలతో తులతూగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. సంక్రాంతి పండగ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాల నడుమ జరుపుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

## రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ స్వర్ణలత ఆధ్వర్యంలో 30 వేల రూపాయల విలువైన రెడీమేడ్ దుస్తులు పంపిణీ

**దాత శారదకు ఘనసన్మానం**




గుడ్లూరు, : మండలంలోని తెట్టు ఎంపీ యూపి పాఠశాల నందు ఎస్ టి పేద విద్యార్థులకు సంక్రాంతి కానుకగా 22 మందికి (30,000/-) కావలి వాస్తువ్యులు డి శారద కుమారుడు రాజ మహేంద్ర రెడిమేడ్ దుస్తులను విద్యార్థులకు బహుకరించారు.ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల విద్యశాఖాధికారి గోవర్ధన్ పాల్గొని శారదకి అభినందనలు తెలిపారు.కావలి రెడ్ క్రాస్ సంస్థ ప్రెసిడెంట్ ఎస్ స్వర్ణలత ఆధ్యరంలో ఎం ఈ ఓ గోవర్ధన్ పాఠశాల ఉపాధ్యాయులు యాసిన్ భాష , మాలకొండయ్య , సి ఆర్ పి సుభాని, చైర్మన్ రియాజ్ దాత శారదని ఘనంగా సన్మానించారు. షేక్ దస్తగిర్ ప్రోద్భలంతో ఈ దుస్తులు ఏర్పాటు చేయటం అయినది.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రియాజ్, ఉపాద్యాయులు పంకా మాలకొండయ్య, యాసిన్ భాష, సి ఆర్ పి సుభాని, సుధాకర్, గ్రామస్తులు సుల్తాన్ భాష పాల్గొని తమ అమూల్యమైన స్పందన తెలియ చేస్తూ దాతలకు అభినందలు ధన్య వాదములు తెలిపినారు.

## భోగిపండుగ శుభాకాంక్షలు తెలిపిన బుర్రా మధుసూదన్ యాదవ్.

కందుకూరు,
భోగభాగ్యాలను ఇచ్చే భోగి భూమికి సంపద, శ్రేయస్సు, ఆనందాన్ని తెచ్చే పండగ భోగి పండుగ అని, రైతు వ్యవసాయ పరికరాలు నాగలిని పూజించే భోగి పండుగ శుభాకాంక్షలు కందుకూరు నియోజకవర్గ ప్రజలకు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. భోగి సంప్రదాయం ప్రకారం తెలుగు ప్రజలు ఇళ్లలోగిళ్ళలను శుభ్రపరచుకొని మామిడి ఆకులు,బంతిపూలతో కొత్త వస్తువులతో అలంకరించుకుంటారు. పాత వస్తువులను భోగిమంటకు సమర్పించి కొత్త శకాన్ని ప్రారంభిస్తారు. భోగి వెలుగులు భోగభాగ్యాలు ప్రతి ఇంటిలో నిండాలని బుర్రా మధుసూదన్ యాదవ్ ఆకాంక్షించారు.